## విద్యా ప్రమాణాలు పెంపొందించుటకై

# ఉపాధ్యాయులు కృషి చేయాలి

**విద్యార్థుల హాజరు నమోదును పారదర్శకంగా, జవాబుదారీగా నిర్వహించాలి**

**ఉపాధ్యాయులు బోధనా పద్ధతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి**

**ఇంగ్లీష్ భాషపై విద్యార్థులు పట్టు సాధించేల ఉపాధ్యాయులు భోదించాలి: జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్**



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జూన్ 24:** విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ సూచించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో బడిబాట కార్యక్రమం, ఉపాధ్యాయుల, విద్యార్థుల ముఖ గుర్తింపు హాజరు పై, జిల్లా విద్యాశాఖ అధికారులతో, మండలాల విద్యాశాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలు, బడిబయట పిల్లల గుర్తింపు, నమోదు ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. జూన్ 6 నుండి 19 వరకు జరిగిన బడిబాట కార్యక్రమంలో విద్యార్థులను ప్రభుత్వ బడులలో చేర్పించేందుకు ఏవిధమైన చర్యలు అవలంబించారని అదే విధంగా బడిబాట లక్ష్యాన్ని ఛేదించేందుకు ప్రవేశాలపై ప్రత్యేక చర్యలు చేపట్టి విద్యార్థులు చేరే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. పిల్లలు ప్రభుత్వ బడులలో చదివి తరువాతి సంవత్సరంలో ప్రవేశాలకు అనాసక్తి చూపిన కారణాలను, తక్కువ శాతం నమోదుకు గల కారణాలను తెలుసుకున్నారు. జిల్లాలో మూతపడిన పాఠశాలలో విద్యార్థులు లేనట్లయితే అక్కడ ఉపాధ్యాయులను సర్దుబాటు చేసి విద్యార్థులు కలిగిన పాఠశాలకు పంపించాలని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించడంలో ఉపాధ్యాయుల సమయపాలన కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. ఫే=ా ద్వారా రోజువారీ హాజరు నమోదును పారదర్శకంగా, జవాబుదారీగా నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, మండల పరిషత్, జిల్లా పరిషత్ పాఠశాలల్లో ఉపాధ్యాయులు, కె.జి.బి.వి లలో సిబ్బంది రోజూ ఎఫ్ ఆర్ ఎస్ ద్వారా ఇన్/అవుట్ చేయాలనిసాంకేతిక సహాయం కెమెరా, నెట్‌వర్క్, యాప్ సమస్యలు ఉంటే వెంటనే ఎంఈఓ/డీఈవో ద్వారా పరిష్కరించాలని అన్నారు. తక్కువ హాజరు శాతం ఉన్న పాఠశాలలు, సిబ్బందిపై డీఈవో స్థాయిలో సమీక్ష చేసి కారణాలు తెలుసుకోవాలన్నారు. హాజరు వల్ల వ్యవస్థలో పారదర్శకత పెరుగుతుందని అన్నారు. ఉపాధ్యాయులు సకాలంలో పాఠశాలకు వచ్చి విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలలల్లో వంట కోసం ఎల్.పి.జీ కనెక్షన్లను, విద్యార్థుల సంఖ్యను బట్టీ ప్రత్యామ్నాయ పద్ధతులను అవలంబించాలని అన్నారు. మధ్యాహ్న భోజన వర్కర్స్ కి హెల్త్ చెక్ అప్ చేపించాలని అన్నారు. ఉపాధ్యాయులు బోధనా పద్ధతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. విద్యార్థులను బయటి ప్రపంచానికే పోటీగా తయారు చేయాలనే దృఢ నిశ్చయంతో విద్యార్థులు ఇంగ్లీషుపై పట్టు సాధించేలా ఇంగ్లీష్ మీడియం లొనే భోదించాలన్నారు. అదే విధంగా పాఠశాలలో ఇంగ్లీష్ ను మాట్లాడే అలవాటును నేర్పించాలన్నారు. విద్యార్థులకు ప్రతి అంశంలో ఇంగ్లీష్ భాషపై అవగాహన కల్పించాలని అన్నారు. అందరూ ఉపాధ్యాయులు సిలబస్ పై పూర్తిగా సన్నద్ధమై రావాలని ,విద్యార్థులకు ప్రతి అంశాన్ని రాబోయే కాలంలో సబ్జెక్టు లలోని అంశాలను గుర్తుకు పెట్టుకొని ఉండేలా , పట్టు సాదించేలా తయారు చేయాలని అన్నారు. ఉపాధ్యాయులు ఇంగ్లీష్ భాషపై విద్యార్థులకు మాట్లాడటం, రాయడం నేర్పించి విద్యార్థులను మెరుగ్గా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ మూర్తి, జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, వివిధ మండలాల మండల విద్యాశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లను ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుంది రాష్ట్ర ప్రభుత్వం**

**కొడిచర్ల తాండ గ్రామ సర్పంచ్ కోర్రశాంతి విష్ణు నాయక్**

**కొడిచర్ల తాండ సభవట్ రాత్తి ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం**

**పాల్గొన్న కొత్తూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేఖర్ రెడ్డి**




**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 24:** అరులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లను తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుంది ఇందిరమ్మ ఇల్లు పథకం పేదలకు నిజంగానే వరంలా మారింది సొంతిల్లు లేని నీరు పేదలకు ఇల్లు కట్టుకోవడానికి వీలుగా ప్రభుత్వం 5, లక్షల ఆర్థిక సహాయాన్ని అందిస్తుందని కొడిచర్ల తాండ గ్రామ సర్పంచ్ కొర్ర శాంతి విష్ణు నాయక్ అన్నారు. కొడిచర్ల తాండ కు చెందిన సభావట్ రాత్తి ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న కొత్తూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేఖర్ రెడ్డి, సిద్ధాపూర్ గ్రామ సర్పంచ్ బాసు నాయక్, విష్ణు నాయక్, వార్డు సభ్యులు రమేష్ నాయక్, పాత్లావత్ రవి నాయక్‌లు పాల్గొన్నారు.

# పోచమ్మ ఆలయ నిర్మాణానికి చాకలి కృష్ణయ్య ఉదార విరాళం

**• రూ.40 వేల వ్యయంతో రాతి దర్వాజా అందజేత • ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘన సత్కారం**



**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 24:** గ్రామీణ ప్రాంతాల్లో ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధికి స్థానిక ప్రజలు అందిస్తున్న సహకారం ఆదర్శంగా నిలుస్తోందని ఆలయ కమిటీ సభ్యులు అన్నారు. వెల్‌జర్ల గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న శ్రీ పోచమ్మ దేవాలయం అభివృద్ధికి గ్రామానికి చెందిన చాకలి కృష్ణయ్య తన వంతు సేవగా సుమారు రూ.40 వేల విలువైన రాతి దర్వాజాను విరాళంగా అందించి భక్తుల ప్రశంసలు అందుకున్నారు. ఆలయ నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్న నేపథ్యంలో దేవాలయ సౌందర్యాన్ని పెంపొందించే లక్ష్యంతో చాకలి కృష్ణయ్య ఈ విరాళాన్ని అందజేయడం విశేషం. ఆయన సేవాభావాన్ని గుర్తించిన ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేకంగా సత్కరించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను అభినందిస్తూ... ఆలయ అభివృద్ధికి అందిస్తున్న సహకారం ఇతరులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మాట్లాడిన కమిటీ సభ్యులు, దేవాలయాలు కేవలం పూజా స్థలాలు మాత్రమే కాకుండా గ్రామ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని అన్నారు. ఆలయ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమకు చేతనైన సహాయ సహకారాలు అందించి భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గ్రామ ప్రజల సహకారంతో పోచమ్మ ఆలయాన్ని అత్యంత సుందరంగా, భక్తులను ఆకట్టుకునే విధంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఆలయ నిర్మాణ పనులు పూర్తయ్యేందుకు మరింత మంది దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందించాలని కోరారు. సమాజ సేవతో పాటు ఆధ్యాత్మిక సేవలోనూ ముందుండే వ్యక్తుల సహకారం వల్లే ఇటువంటి మహత్తర కార్యక్రమాలు విజయవంతమవుతాయని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధితో పాటు ఆలయ అభివృద్ధి కూడా ప్రతి గ్రామస్తుడి బాధ్యతగా భావించి సహకరించాలని కోరుతూ... చాకలి కృష్ణయ్య వంటి దాతల సేవలు ఎల్లప్పుడూ గుర్తుండిపోతాయని కమిటీ సభ్యులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కావాలి జగన్, మట్ట మల్లేష్, తుప్పరి కుమార్, కావలి నరసింహ (కెవిఎం), కటికల తిరుపతయ్య, మాజీ ఉపసర్పంచ్ ఈరమోని రాజు, జన్మల యాదయ్య , రాందాస్, కావలి నరసింహ, దొడ్డి రవీందర్, దాస్య నాయక్, తుప్పరి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



# చిన్నారిని ఆశీర్వదించిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 24:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం సాయిరెడ్డి పల్లి గ్రామ వాస్తవ్యులు కూస దివ్య -విజేందర్ కుమార్తె సాద్వి- సారి ఫంక్షన్ కి హాజరై చిన్నారిని ఆశీర్వదించిన టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు చల్లా శ్రీపాల్ రెడ్డి నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివకుమార్, ఏ జి పి రాజు కుమార్ మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి సాయిరెడ్డి పల్లి సర్పంచ్ బండారు పల్లి వినయకుమారి -శ్రీనివాస్ రావు ఉపసర్పంచ్ పెండ్లి రవి సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతి రెడ్డి సింగం అరుణ్ బూర్గు నరేష్ కుమారస్వామి పొనుగోటి సురేష్ కందిక ప్రవీణ్ రామరావు రాము లావుడ్యా రమేష్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# పంజాల బిక్షపతి గౌడ్‌ను పరామర్శించిన నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్

**• చల్లా రగోతంరెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ.**



**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 24:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణ కేంద్రానికి చెందిన పంజాల బిక్షపతికి చేయి ఆపరేషన్ జరిగిన సందర్భంగా, వారిని పరామర్శించి, మనోధైర్యం కల్పించిన నెక్కొండ గ్రామ సర్పంచ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదునూరి సాయి కృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లారగోతం రెడ్డి, డిసిసి సభ్యులు నేతుల సారంగపాణి యాదవ్, వార్డ్ సభ్యులు మహమ్మద్ అమీర్, రామారపు రాము, తాళ్లపల్లి భాస్కర్, పొట్లపల్లి వీరస్వామి, తాల్లపల్లి చెన్నకేశవులు, కొత్తకొండ గణేష్, చల్లా చందు రెడ్డి, బైరు నరసయ్య తదితరులు.

# రాయికల్ పాఠశాలను సందర్శించిన ఎంఈఓ

**• మౌలిక వసతులను నిర్లక్ష్యం చేస్తే.... కఠిన చర్యలు తీసుకుంటాం**

**• పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తాం**

**• ఫరూఖ్ నగర్ మండలం ఎంఈఓ మనోహర్**





**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 24:** రాయికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత కొంతకాలంగా అపరిశుభ్రత శోచాలయాలు, మౌలిక వసతులు ఉన్నాయని తమ దృష్టికి వచ్చిన నేపథ్యంలో.... మంగళవారం ఫరూక్ నగర్ మండలం ఎంఈఓ మనోహర్ పాఠశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పాఠశాలలో మౌలిక వసతులు, విద్యా బోధనలు, ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్నం భోజనం, శోచాలయాలు , పాఠశాలల పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ప్రస్తుతం పాఠశాలలో సమస్యలన్నిటిని పరిష్కరించామని, మరికొన్ని సమస్యలు తమ దృష్టికి వచ్చాయని , వాటిని కూడా అతి త్వరలో పూర్తిచేసి విద్యార్థుల బోధనకు మంచి వాతావరణం కల్పిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి.... పాఠశాలలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మరేమైనా సమస్యలు ఉంటే నిర్భయంగా తమ దృష్టికి తీసుకురావచ్చని విద్యార్థులకు సూచించారు.

# నూతన ఏఈఓని కలిసి సన్మానించిన పిట్ట కాల్ బోర్ తండా సర్పంచ్ సూర్య భాయ్ నాయక్

**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 24:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పరిధిలోని పెట్టకాల్ బోడు తండా జీ, పి,కి నూతనంగా వచ్చిన ఏ ఈ ఓ అరవింద్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన, గ్రామ సర్పంచ్ సూర్య భాయ్ నాయక్, కార్యదర్శి కే,సాంబరాజు, వెంకన్న,రవి, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



